




# 43లో 23 అందం

## కుర్రకారుకు కరీనా అందాల ఫీస్ట్

బాలీవుడ్ హాట్ బ్యూటీస్ ల్లో కరీనా కపూర్ ఖాన్ శైలి విభిన్నం. 2000 సంవత్సరంలో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడు దశాబ్ద కాలం పాటు బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ మోస్ట్ బిజీ హీరోయిన్ గా పేరు దక్కించుకుంది. స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా పేరు ను దక్కించుకున్న ముద్దుగుమ్మ కరీనా కపూర్ ఖాన్ పెళ్లి, పిల్లల తర్వాత కూడా సినిమాల్లో బిజీగా ఉంది. కరీనా కపూర్ ఖాన్ వయసు 43 ఏళ్లు.. అయినా కూడా ఆమె అంత వయసు అన్నట్లుగా అస్సలు కనిపించదు. తాజాగా కరీనా కపూర్ షేర్ చేసిన బ్లాక్ డ్రెస్ హాట్ ఫోటో షూట్ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. క్లీ వేస్ షో తో మతి పోగొట్టడమే కాకుండా కవ్వించే చూపులతో చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ ఈ ఫోటోలకు తెగ కామెంట్స్ చేస్తున్నారు.




### 36 ఏళ్ల తర్వాత నాయకన్‌తో

# మణిరత్నం మూవీ

అగ్ర నటుడు కమల్ హాసన్, దిగ్గజ దర్శకుడు మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన 'నాయకుడు' (1987) చిత్రం ఓ క్లాసిక్‌గా నిలిచిపోయింది. దాదాపు 36 ఏండ్ల విరామం తర్వాత వీరిద్దరి కలయికలో తెరకెక్కుతున్న తాజా చిత్రం శుక్రవారం చెన్నైలో ఘనంగా ప్రారంభమైంది. రాజ్‌కమల్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ పతాకాలపై కమల్‌హాసన్, మణిరత్నం, ఆర్.మహేంద్రన్, శివ అనంత్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు ఏ.ఆర్.రెహామాన్ సంగీతాన్నందిస్తున్నారు. . ఈ చిత్రానికి కెమెరా: రవి కె చంద్రన్, యాక్షన్: అన్బరిన్, ఎడిటర్: శ్రీకర ప్రసాద్, సమర్పణ: ఉదయనిధి స్టాలిన్ రెడ్ జెయింట్ మూవీస్, రచనదర్శకత్వం: మణిరత్నం.

### అర్జున్ కుమార్తెకు

# హీరోతో నిశ్చితార్థం



ప్రముఖ నటుడు అర్జున్ పెద్ద కుమార్తె ఐశ్వర్య త్వరలో పెళ్లిపీటలెక్కబోతుంది. కోలీవుడ్ దిగ్గజ నటుడు తంబి రామయ్య కొడుకు, నటుడు ఉమాపతి రామయ్యతో ఐశ్వర్య వివాహ నిశ్చితార్థం జరిగింది. ఈ వేడుకకు ఇరువురి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉమాపతి రామయ్య, ఐశ్వర్య కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్నారు. అర్జున్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఓ రియాలిటీ షోలో ఉమాపతి పాల్గొనడంతో ఇరు కుటుంబాల మధ్య పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ఉమాపతి, ఐశ్వర్య ప్రేమలోపడ్డారు. అయితే ఈ విషయాన్ని ఇంట్లో చెప్పి పెళ్లి ప్రతిపాదన చేశారు. అంగీకారం లభించడంతో వివాహానికి లైన్ క్లియర్ అయ్యింది. కాగా తంబి రామయ్య ప్రముఖ హాస్యనటుడిగా, సహాయ నటుడిగాను చాలా తమిళ సినిమాల్లో నటించారు.



# రాయల్ రాజ్‌పుత్ అందాల విందు

ఒక్క సినిమాతో కుర్రాళ్ళ మనసు దోచేసింది అందాల భామ పాయల్ రాజ్ పుత్. ఈ పేరు వింటే చాలు కుర్ర కారుకు చెమటలు పడతాయి. వెండితెరపై ఆమె చేసిన పాత్రలు అలాంటివి మరి. చేసింది తక్కువ చిత్రాలే అయినా బోల్డ్ హీరోయిన్ గా భారీ ఇమేజ్ తెచ్చుకుంది. తాజాగా మంగళవారం సినిమాలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మూవీ ప్రమోషన్ లో ఈ ముద్దుగుమ్మ బిజిబిజీ గడుపుతోంది.



### వరుణ్, లావణ్యల

# వివాహం

**సతీసమేతంగా ఇటలీకి బయలు దేరిన పవన్ కల్యాణ్**

మెగాస్టార్ చిరంజీవి సోదరుడు నాగబాబు కుమారుడు, హీరో వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠీల పెళ్లి ఇటలీలో నవంబర్ ఒకటో తేదిన జరగనుంది. ఇటలీలో జరిగే ఈ వివాహానికి హాజరవడానికి పవన్ కల్యాణ్ సతీసమేతంగా ఇటలీకి బయల్దేరారు. వాస్తవానికి ఎన్నికల నేపథ్యంలో బిజీగా ఉన్న పవన్ ఇటలీకి వెళ్తారా? లేదా? అనే విషయంలో కొంత సందేహం ఉండేది. అయితే ఈ సందేహాలకు ముగింపు పలుకుతూ పవన్ తన భార్యతో కలిసి ఎయిర్ పోర్టులో ప్రత్యక్ష మయ్యారు. మరోవైపు ఇప్పటికే కొందరు మెగా కుటుంబ సభ్యులు ఇటలీకి చేరుకున్నారు. ఈరోజు, రేపటి లోగా మిగిలిన వారందరూ చేరుకోబోతున్నారు.



### హాట్ హాటీ అంటీ ప్రగతి

# రెండో పెళ్లికి రెడీ

90 వ దశకం లో హీరోయిన్ గా రంగ ప్రవేశం చేసిన ప్రగతి ప్రస్తుతం తెలుగు చిత్రాల్లో క్యారెక్టర్ రోల్స్ చేస్తూ బిజీ ఆర్టిస్ట్ గా మారిపోయింది. తల్లి, అత్త తరహా పాత్రలకు ఆమె ఇప్పుడు కేరాఫ్ అడ్రస్ గా మారింది.. చిన్న వయసులోనే వివాహం కావడం, ఆ వివాహం విడాకులకు దారితీయడం కూడా జరిగిపోయి రెండు దశాబ్దాలు గడిచిపోయాయి. భర్తతో పిన్న వయసులోనే విడిపోయాక ప్రగతి పిల్లల పోషణ కోసం ఎన్నో కష్టాలు పడిందట. ఇప్పుడు ఆమె టాలీవుడ్ లో క్రేజీ క్యారెక్టర్ ఆర్టిస్ట్. ప్రస్తుతం ప్రగతి వయసు 47. ఇక పెళ్లి చేసుకోకూడదు అనుకున్నప్పటికీ ప్రగతి రెండవ వివాహానికి సిద్ధం అవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. 47 ఏళ్ల వయసులో కూడా హాట్ లో కనిపిస్తున్న ప్రగతికి టాలీవుడ్ లో ఓ నిర్మాత మ్యారేజ్ చేసుకుంటానని ప్రపోజ్ చేశాడట. గతంలో ప్రగతి అతడి చిత్రాల్లో కూడా నటించినట్లు తెలుస్తోంది. నిర్మాత స్వయంగా వచ్చి ప్రేమతో పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో ప్రగతి కూడా అంగీకారం చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. తనకు కూడా ఓ తోడు ఉంటే బావుంటుంది కాబట్టి ప్రగతి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.



# 26 ఏళ్ల వయసులో 22 మంది పిల్లలు!

- సెంచరీ లక్ష్యంగా నాన్ స్టాప్..?
- తల్లి, తన భర్తను పోలీసులు జైలుకు పంపినప్పటికీ..
- ఓ రష్యన్ మహిళ ఘనకార్యం

హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో : ఓ రష్యన్ మహిళ ఒకరిద్దరు కాదు.. ఏకంగా 22 మంది పిల్లలకు జన్మనిచ్చింది. ఈ మహిళ వయస్సు కేవలం 26 సంవత్సరాలు. వినడానికే ఆశ్చర్యంగా ఉంది కదూ.. కానీ ఇది నిజం. సోషల్ మీడియా లో తీగ వైరల్ అవుతోంది. 26 ఏళ్ల రష్యన్ మహిళ క్రిస్టినా ఓజ్టర్క్ జార్జియాలో నివసిస్తున్నారు. ఆమెకు 22 మంది పిల్లలు ఉన్నారు, అయితే ఆమె ఈ సంఖ్యను 3 అంకెలకు అంటే 100కి మార్చాలని కోరుకుంటుంది. పిల్లలకు జన్మనిచ్చే విషయంలో ఆమె ఒక సెంచరీ చేయాలనుకుంటున్నారు. 26 ఏళ్ల మహిళ 22 మంది పిల్లలను ఎలా కలిగి ఉంటుందని చాలామంది ఆశ్చర్యపోతున్నారు. అయితే ఆమె 100 మంది పిల్లలకు జన్మనివ్వాలని అనుకోవడం విని చాలా మంది షాక్ అవుతున్నారు. క్రిస్టినా పెద్ద 8 ఏళ్ల కుమార్తె విక్టోరియా సమయంలో సహజంగా గర్భం దాల్చింది.
అయితే ఆ తర్వాత వచ్చిన 21 మంది పిల్లలు సరోగసీ ద్వారా జన్మించారు. ఈ 21 మంది పిల్లలలో 20 మంది 2020లో జన్మించారు. ఆమె వారందరినీ చాలా ప్రేమిస్తోంది.